# ఈసెట్ కౌన్సెలింగ్ నిర్వహణపై విమర్శించడం జగన్ అజ్ఞానానికి నిదర్శనం

**దెందులూరు జులై 1 నవభూమి** ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.మహేష్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ ఈసెట్ కౌన్సెలింగ్ నిర్వహణపై విమర్శించడం జగన్ అజ్ఞానానికి నిదర్శనమని విమర్శించారు గతంలో ఈసెట్ కౌన్సెలింగ్ ఎప్పుడు నిర్వహించారో జగన్ కు తెలియదు వైసీపీ హయాంలో ఈసెట్ కౌన్సెలింగ్ 2022లో సెప్టెంబరులో జరిగింది , 2023లో జులై ఆఖరుకు కౌన్సెలింగ్ పూర్తి చేశారు ఈ సంవత్సరం జులై మూడో వారంలోపు ఈసెట్ కౌన్సెలింగ్ పూర్తిచేస్తాం అని ఇదివరకే లోకేష్ చెప్పడం జరిగింది వైసిపి పాలనలో విద్యారంగం నాశనమైందని, జగన్ అస్తవ్యస్తం చేసిన విద్యా వ్యవస్థను గాడిన పెడుతున్నాం అని తెలియజేశారు విద్యారంగం ఒక రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే అత్యంత ముఖ్యమైన రంగం అభివృద్ధి కోరుకునే ఏ ప్రభుత్వమైనా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి, విద్యను అందరికీ చేరువ చేయాలి.కానీ జగన్ రెడ్డి ప్రభుత్వం ఈ ప్రాథమిక లక్ష్యానికి పూర్తిగా విరుద్ధంగా వ్యవహరించింది. గత ఐదేళ్ల పాలనలో విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించి లక్షలాది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రవేట్ స్కూల్ లకు తరలించేందుకు ప్రయత్నించింది, ఫలితంగా గ్రామీణ విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదురుకున్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి మణికంఠ, ఏలూరు నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ నాయకురాలు పిల్లిశెట్టి వింధ్య, %ఎ%.స్వామి,మిరపాల శ్రీకాంత్,మోర్ సతీష్, అభినయ్,శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీ శ్రీధర్‌ను కలిసిన పార్టీ నియోజకవర్గం ఇన్చార్జిలు





**ఏలూరు–నవభూమి:** మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్ ను మంగళవారం ఏలూరులో ఆయన నివాసంలో దెందులూరు మాజీ ఎమ్మెల్యే దెందులూరు నియోజకవర్గం ఇంచార్జ్ కొఠారు అబ్బయ్య చౌదరి ఏలూరు నియోజకవర్గవైఎస్ఆర్సిపి ఇన్చార్జి మామిళ్ళపల్లి పార్థసారథి మర్యాదపూర్వకంగా కలిశారు రెండు నియోజకవర్గాల్లో పరిస్థితులను వివరించారు. వడ్డీల కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ ముంగర సంజీవ్ కుమార్, దెందులూరు వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర ఏలూరు ఏఎంసీ మాజీ చైర్మన్ నేరుసు చిరంజీవి ఏలూరు నగర పార్టీ అధ్యక్షులు గుడుదేశీ శ్రీనివాస్ మాజీ కార్పొరేటర్లు మున్నూరు జాన్ గుర్నాథ్ జక్కుల బెనర్జీ దాసరి రమేష్ ఉన్నారు.కామవరపుకోట మండలం వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి మిడ తా రమేష్ రైల్వే బోర్డ్ మెంబర్ వెంకటేశ్వరరావు వైఎస్ఆర్సిపి ప్రచార విభాగం జిల్లా అధ్యక్షులు సిహెచ్ బోగారావ్ ఏపీ లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సొంగా సందీప్ నాయకులు ఉన్నారు. చింతలపూడి మండలం చింతలపూడి ఎంపీపీ డాక్టర్ మామిళ్ళపల్లి రాంబాబు వెంకటాద్రి గూడెం గ్రామసర్పంచ్ రామారావు రాఘవపురం మాజీ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ బోగారావు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.కొయ్యలగూడెం మండలం కొయ్యలగూడెం ఎంపీపీ గంజిమిల్లి రామారావు వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి గంటా శ్రీను జిల్లా ఉపాధ్యక్షులు సోమరాజు జిల్లా కార్యదర్శి మూర్తి సీనియర్ నాయకులు గంగరాజు మూర్తి ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మద్దు గోపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు. పెద్ద ఎత్తున మాజీ ఎంపీ శ్రీధర్ బాబును వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కలిశారు

## విద్యావ్యవస్థను ప్రక్షాళన చేయాలి దళితసేన డిమాండ్

**దెందులూరు జూలై 1 నవభూమి** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణంలో ఏర్పాటు చేసిన దళిత సేన ముఖ్య నాయకుల సమావేశంలో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలని రవి ప్రకాష్ డిమాండ్ చేశారు రాష్ట్రంలోని



ప్రైవేటు కళాశాలలు మరియు ప్రైవేటు పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చుకొని బడుగు బలహీన వర్గాల కు చెందిన విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల వద్ద నుండి లక్షలాది , వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఉండడాన్ని రవిప్రకాష్ తప్పు పట్టారు అందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ గారు ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులు కాకుండా అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కళాశాల లు మరియు ప్రైవేటు పాఠశాల ల యొక్క యాజమాన్యాలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వ%శీ% నిర్దేశించిన ఫీజులనే కట్టించుకునే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారి నీ రవి ప్రకాష్ విజ్ఞప్తి చేశారు సమావేశంలో దళితసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకర్లమూడి వెంకటరావు దళిత సేన పశ్చిమగోదావరి జిల్లా మహిళా అధ్యక్షురాలు దిరుసు పాముల పుష్ప తాడేపల్లిగూడెం మండల దళిత సేన ఇంచార్జ్ కిలాడి రవి కడియద్ద గ్రామ అధ్యక్షులు గడ్డం సుందర్రావు రామన్నగూడెం గ్రామ అధ్యక్షులు మర్లపూడి శ్రీనివాసరావు కడకట్ల అధ్యక్షులు కన్నెపో సుబ్బారావు మొదలగు వారు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్స్ డే

### "వైద్య రంగం పవిత్ర మైనది "

### డియంఎచ్ఒ డా ఈబి దేవి

**అనంతపురం జులై 01 నవభూమి** డాక్టర్స్ డే సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ప్రోగ్రాం అధికారులు, కార్యాలయ సిబ్బందితో కలిసి డాక్టర్స్ డే నిర్వహించారు .ఈ సందర్భంగా కార్యాలయంలోని సిబ్బంది డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి కి మరియు ఇతర వైద్య అధికారులకు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్రావు,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ యుగంధర్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ నారాయణస్వామి ,డాక్టర్ నరేందర్ రెడ్డి, ఎస్ ఓ మహమ్మద్ రఫీ,డెమో త్యాగరాజు, గంగాధర్, ఎచ్ ఈ ఈ ఓ నాగరాజు, కిషోర్, పణి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



### వైద్యులు మన జీవిత రథసారథులు..

# సేవలతో చిరకాల దేవతలు

- సురేంద్రబాబు, ప్రిన్సిపాల్
- భాష్యంలో ఘనంగా డాక్టర్స్ డే








**ఆదోని,జూలై1:(నవభూమి ప్రతినిధి):** వైద్యులు మన జీవితాల్లో రథసారథులని.. సేవలతో చిరకాల దేవతలని భాష్యం బ్రాంచి 1 ప్రిన్సిపాల్ సురేంద్రబాబు అభివర్ణించారు. సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా పాఠశాలలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా డా.కార్తికేయన్ పాల్గన్న వేడుకల్లో ప్రిన్సిపాల్ సురేంద్రబాబు మాట్లాడుతూ వైద్యం నారాయణ హరి..సమాజంలో డాక్టర్ల పాత్ర ప్రధానమైనదని అన్నారు. భాష్యం విద్యా సంస్థలలో చదువుకున్న విద్యార్థులు ఎంతోమంది డాక్టర్లుగా స్థిరపడటం తమకు గర్వకారణమని తెలిపారు. వీరంతా సమాజంలో సేవ చేయడానికి ముందుండాలని అభిలషించారు. తల్లిదండ్రులు, గురువులు ప్రత్యక్ష దేవుళ్లని, వారి తర్వాత అంతటి స్థానం డాక్టర్లదేనని సురేంద్రబాబు అన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కంటి డాక్టర్ కార్తికేయన్ మాట్లాడుతూ కంటికి సంబంధించిన విషయాలు చక్కగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వివరించారు. తను కూడా గుంటూరు భాష్యం విద్యార్థినిని హర్షధ్వానాల మధ్య తెలిపారు. భాష్యం చైర్మన్ రామకృష్ణ, అప్పటి తన ప్రిన్సిపాల్ గోపి, వైస్ ప్రిన్సిపాల్ అనిల్ ఇచ్చినటువంటి ప్రోత్సాహాన్ని ఇప్పటికీ ఎప్పటికీ మరవలేనంటూ గుర్తు చేసుకున్నారు. తను ఒక డాక్టర్‌గా ఈ రోజు అందరి ముందు నిలబడి మాట్లాడుతున్నానంటే భాష్యం నేర్పినటువంటి నైతిక విలువలేనన్నారు. ఈ వేడుకల్లో ప్రధానోపాధ్యాయురాలు శిరీష, వైస్ ప్రిన్సిపాల్ భార్గవ్ పవన్, ఉపాధ్యాయ బృందం పాల్గన్నారు. విద్యార్థులు డాక్టర్ కార్తికేయన్‌ను ఘనంగా సన్మానించారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి



**అనంతపురం జూలై 01 నవభూమి** విజయవాడ నగరంలోని తాడేపల్లి లోని పార్టీ కార్యాలయంలో పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని పార్టీ ఎన్ ఆర్ ఐ వింగ్ కో– ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో నార్పల మండల నాయకులు రఘునాథ్ రెడ్డి, పుట్లూరు ఎంపీపీ రాఘవరెడ్డి, గార్లదిన్నె మండల నాయకుడు నరేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ నేత ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం శ్రమిస్తుంటారని నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వారి సమస్యలను పరిష్కరించడమే మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యం అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏ పట్టణానికి వెళ్లిన ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని రాబోవు ఎన్నికల్లో వైసిపి పార్టీ గెలుపు ఖాయమని అన్నారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్న ఏ ప్రభుత్వం చేయని విధంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు లబ్ధి చేకూరిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో డి బి టి ద్వారా ప్రజలకు రెండు లక్షల 75 వేల కోట్లు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలు కూల్చే వరకు ఉద్యమం ఆగదు

- ఆదివాసి చట్టాల అమలకు - హక్కుల సాధనకు యువత ఉద్యమించాలి
- ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను పిలుపు

**చింతూరు నవభూమి :**మంగళవారం నాడు ఆదివాసి సంక్షేమ పరిషత్– ఏ ఎస్ పి (274/16) మరియు ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ ఏ వి ఎస్ పి ఆధ్వర్యంలో చింతూరులో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆదివాసులు కల్పించిన చట్టాలు అమలు అవ్వాలన్నా, హక్కులు దక్కలన్నా చదువుకున్న యువత మేలుకోవాలని, గ్రామస్థాయి నుంచి యువత ఉద్యమానికి నాంది పలకాలని పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో కొనసాగుతున్న అక్రమ కట్టడాల తొలగింపు ప్రక్రియను ఉద్దేశించి మాట్లాడుతూ, అక్రమ కట్టడాల తొలగింపు ప్రక్రియలో ఉన్నత న్యాయస్థానాల ఆదేశాలను ధిక్కరిస్తూ స్థానిక పంచాయతీ, రెవెన్యూ అధికారులు సొంత పెత్తనాలు చేస్తున్నారని, అంతేకాక నాన్ ట్రైబల్స్ కి అనుకూలంగా సపోర్ట్ చేస్తూ ఏజెన్సీ చట్టాలను అమలు చేయకుండా అక్రమ కట్టడాలను కూల్చకుండా చాలా చోట్ల మార్కింగ్ లు వేసి నిలుపుదల చేశారని విమర్శించారు. మిగతా చోట్ల అక్రమ కట్టడాలు కార్యక్రమం కొనసాగుతున్న చింతూరులో మాత్రం అక్రమ కట్టడాలు కూల్చకపోవటం గల కారణాలేమిటో తెలియజేయాలని పంచాయతీ రెవెన్యూ మరియు ఐటీడీఏ అధికారులను ఆయన ప్రశ్నించారు. అక్రమ కట్టడాలు కూల్చకుండా ఉండటానికి అధికారులకు భారీ ఎత్తున నాన్ ట్రైబల్స్ నుండి ముడుపులు ముట్టినట్లు ఆయన ఆరోపించారు. అధికారులు ఏమాత్రం నిజాయితీపరులైన, తమ చిత్తశుద్ధిని చూపించాలని తక్షణమే చింతూరు తో పాటు డివిజన్లోనితో నాలుగు మండలాల్లో గల అక్రమ కట్టడాలను తక్షణమే కూల్చివేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొందరు అధికారులు గిరిజనయేతర స్థిర నివాసాలు వ్యాపార సముదాయాలు పోకుండా ఉండటానికి ఆదివాసులు (బినామీలు) పేరుతో కోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్స్ తెచ్చుకొండి అనీ నాన్ ట్రైబల్స్ కి సలహాలిస్తున్నారని మండిపడ్డారు. న్యాయస్థానం జీ ఓ 3 ని రద్దు చేస్తే ఆ నిబంధనలను తూచా తప్పకుండా పాటించి ఆదివాసిల ఉద్యోగ ఉపాధి ఫలాలను దూరం చేసిన అధికారులకు, అదే చిత్తశుద్ధి అదే న్యాయస్థానాలు ఇచ్చిన అక్రమ కట్టడాలు కూల్చివేత ఉత్తర్వులను ఎందుకు తూచా తప్పకుండా పాటించడం లేదో తెలపాలని ప్రశ్నించారు. ఏజెన్సీలో పనిచేస్తున్నటువంటి అధికారులు ఆదివాసులకి వ్యతిరేకంగా ఉన్న ఉత్తర్వులు మాత్రం తక్షణమే అమలు చేస్తారని, అదే నాన్ ట్రైబల్స్ కి వ్యతిరేకంగా ఏదైనా ఉత్తర్వులు ఉంటే వాటిని నిర్లక్ష్యం చేస్తూ ఆ ఉత్తర్వులను సంబంధిత జీవో లను, మరియు సంబంధిత చట్టాలను నీరుగార్చడంలో ముందుంటారని విమర్శించారు. ఇటువంటి అధికారులకు తోడుగా ఆదివాసి రిజర్వేషన్ మరియు ఆదివాసి ఓట్లతో గెలిచిన ప్రజా ప్రతినిధులు అండగా ఉంటూ ఆదివాసులకు ద్రోహం చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఏది ఏమైనప్పటికీ అక్రమ కట్టడాలను కూల్చే వరకు, వలస నాన్ ట్రైబల్స్ ను ఏజెన్సీ నుండి తరిమే వరకు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉద్యమం ఆగదని తెలియజేశారు. అధికారులు ఇప్పటికైనా అక్రమ కట్టడాలు కూల్చివేత చింతూరు డివిజన్లో ప్రారంభించాలని ముంపు పేరుతో వరదలు పేరుతో సత్కారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కరోనా టైం లో ఒకపక్క జనాలు చనిపోతుంటే అదే టైం ని అదునుగా చూసుకొని నాన్ ట్రైబల్స్ అందరూ ఏకమై పెండింగ్లో ఉన్న జీవో నెంబర్ 3 వ్యతిరేక కేసును వెలికి తీసి కుట్రతో రద్దు చేయించారని, అప్పుడు ఆదివాసులపై లేని మానవత్వం, ఇప్పుడు వరదల పేరుతోటి ముంపు పేరుతోటి నాన్ ట్రైబల్స్ పై ఎందుకు చూపిస్తున్నారో దాని వెనుక పరమార్థం ఏంటో తెలపాలని ప్రశ్నించారు. అతి త్వరలోనే అక్రమ కట్టడాలు కూల్చివేత ప్రక్రియ వేగవంతం చేయాలని తీవ్రస్థాయి ఉద్యమం మొదలవుతుందని ఆ తర్వాత జరిగే పరిణామాలకు అధికారులు, ప్రభుత్వాలే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. చింతూరు ఐటీడీఏ పీవో కి మరియు చింతూరు ఎమ్మార్వో కి కోర్టు నిబంధనలపై చిత్తశుద్ధి లేదు గానీ ఒరిస్సా నుంచి వలస వచ్చి తాము పోర్జా ఎస్టి లమని, మాకు ఎస్టి ధ్రువపత్రాలు ఇవ్వాలని వలసవాదులు రాజకీయం చేస్తుంటే వాళ్లకు మాత్రం తక్షణమే ఎస్టి కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని ఆదేశిస్తున్నారని అన్నారు. పోర్జా లు వాస్తవానికి ఒరిస్సా రాష్ట్రంలో ఎస్టి లే కానీ మోతుగూడెం ప్రాంతంలోకి వలస వచ్చిన వాళ్ళు నిజమైన ఎస్టి పోర్జా తెగలే అని అధికారుల దగ్గర ఏమి ఎవిడెన్స్ ఉన్నాయో తెలపాలన్నారు. మామూలుగా సొంత రాష్ట్రంలోని మైదాన ప్రాంతంల నుండి ఏజెన్సీ ప్రాంతాలకు వలసలు వచ్చిన నాన్ ట్రైబల్స్ రెవిన్యూ అధికారులకు తప్పుడు ధృవపత్రాలు చూపిస్తూ, రాజకీయ పార్టీల సహకారంతో నకిలీ ఎస్టి ధృవపత్రాలు పొందుతున్నారని, అలాంటిది ఒరిస్సా నుండి వచ్చి తాము ఎస్టీలమే అంటే వెంటనే వాళ్ళకి ధ్రువపత్రాలు ఇవ్వటానికి అధికారులకు ఎందుకంత ఉత్సాహం అర్థం కావట్లేదు అన్నారు. గతంలో కూడా ఇలాగే రాజకీయ నాయకుల తోటి ఎస్టీ ధృవపత్రాలు కోసం గతంలోని అధికారులను ఒత్తిడి చేస్తే అప్పుడు కూడా ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసి నిలుపుదల చేయడం జరిగిందని, మళ్లీ కొత్తగా ఇప్పుడు వచ్చిన అధికారులు వాళ్లకి ఎస్టీ ధృపత్రాలు ఇవ్వాలని చూడటం సరికాదని అన్నారు. ఒకరు ఇద్దరికీ ఇవ్వటం మొదలుపెడితే భారీగా వలసలు మొదలై అందరికీ ఎస్టీ ధ్రువపత్రాలు ఇవ్వాల్సి ఉంటుందని, ఈ ఆలోచనను విరమించుకోకపోతే ఎస్టీ ధ్రువపత్రాలు జారీ చేసే అధికారులకు ఏ విధంగా బుద్ధి చెప్పాలో అలా చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కట్టం కిరణ్ బాబు, ముర్రం సురేష్, గాలి శ్రీకాంత్, సున్నం కృష్ణ, పీసం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



### ఎన్టీఆర్ భరోసా పథకం

# పేదల జీవితాలకు భరోసా:కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం. జూలై 1.(నవభూమి ప్రతినిధి)** ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా. పేద ప్రజలకు సామాజిక భద్రత తోపాటు గౌరవ ప్రద జీవితానికి భరోసా ఏర్పడు తోందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు .మంగళవారం స్థానిక పుర పాలక సంఘ 25 వ వార్డు 15వ సచివాలయ పరిధిలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ చేస్తున్న వార్డు సచివాలయ కార్యదర్శు లు ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా ఇంటింటికి పింఛన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. అనంతరం వికలాంగులకు వృద్ధులకు స్వయంగా పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పటిష్ట పర్యవేక్షణ, సమన్వయంతో సజావుగా పెన్షన్ల పంపిణీ జరుగు తోందన్నారు స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనికతకు అను గుణంగా ప్రత్యేక ప్రణాళికతో పీ4 వంటి వినూత్న విధా నాలను ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పురపాలక సంఘ పరిధిలో అన్ని కేటగిరీలు కలిపి మొత్తం 4,361 మందికి రూ కోటి 94 లక్షల 72 వేల పంపిణీ చేస్తున్నట్లు తెలి పారు. 25వ వార్డు నందు 193 మందికి రూ 8,51,500 లు కేటగిరీల వారీగా పంపిణీ జరుగుతుందన్నారు లబ్దిదా రులకు పెన్షన్ మొత్తం సరైన విధంగా అందుతుందా లేదాఅనే విషయాన్ని అడిగి తెలు సుకున్నారు. ఎక్కడా ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారద ర్శకంగా, జవాబుదారీ తనం తో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల మొత్తా న్ని లబ్దిదారుల ఇళ్ల వద్దే అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమంలో ప్రజల సంతృప్తి స్థాయి మెరుగుపడేలా ప్రభుత్వ సేవలందించేందుకు కృషి చేస్తున్నట్లు వివరిం చారు. పెన్షన్ల పంపిణీపై నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ చేయడం జరుగు తోందని, క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వ యంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా చూస్తున్నారన్నారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో లబ్దిదారులతో మాట్లాడి పెన్షన్లు అందుకో వడంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా, సమయానికి అందిందా లేదా అని లబ్ధిదారుల అభిప్రాయాలను అడిగి తెలుసు కున్నారు. ఇటీ వల భర్త సామాజిక భద్రతా పింఛను పొందుతూ మరణిస్తే, భార్యకు తదుపరి నెల నుంచే పింఛను అందేలా స్పౌజ్ పింఛన్ కేటగిరీని ప్రవేశ పెట్టారన్నారు. కొన్ని సంద ర్భాలలో ఒకటో తేదీ సెలవు దినం వస్తే ఒకరోజు ముందు గానే పింఛన్లు పంపిణీ చేస్తు న్నామన్నారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికు లు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు, హిజ్రాలు, హెచ్ఐవీ బాధి తులు, కళాకారులు వంటి సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించే లక్ష్యంతో ఎన్టీ ఆర్ భరోసా అమలు చేయబ డుతోందన్నారు. సచివాలయ ఇతర ఉద్యో గులతో పింఛన్ల పంపిణీని నిర్వహిస్తున్నార న్నారు.లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేస్తు న్నారన్నారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో ఉన్నవారు నేరుగా పింఛను అందు కోవడం జరుగుతుంద న్నారు. ఒకటో తేదీన ఏదైనా కారణం చేత పింఛను తీసు కోలేని వారికి తదుపరి ఒకటి లేదా రెండు రోజుల్లో మళ్ళీ పంపిణీ చేస్తారని లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని తెలిపారు. చెల్లించని పింఛన్లకు సంబంధించిన కారణా లను సంక్షేమ సహా యకులు నిరేశిత తేదీలోపు ఆన్లైన్లో నమోదు చేస్తార న్నారు ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పురపా లక సంఘ కమిషనర్ నిర్మల్ కుమార్, డి ఆర్ డి ఏ, పి డి సాయి నాథ్ జయచంద్ర గాంధీ, తదితరులు పాల్గొ న్నారు.








## సుపరిపాలన తొలి అడుగు- ఇంటింటికి తీసుకెళ్లాలి

**బాపట్ల - నవభూమి:** సుపరిపాలన తొలి అడుగు- ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఇంటింటికీ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో బూత్ ఇన్ ఛార్జిలదే కీలక పాత్ర అని అన్నారు.బాపట్ల నియోజకవర్గంలలో 202 బూత్ ల పరిధిలో విస్తృతంగా కార్యక్రమం జరగాలన్నారు. రోజుకు ఒక్కొక్క బూత్ ఇన్ ఛార్జ్ 50 ఇళ్లకు వెళ్లాలి ప్రతి ఇంటి వద్ద 2 నుంచి 3నిమిషాల సమయం కేటాయించాలని అన్నారు.ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ ను యాప్ లో అప్ లోడ్ చేయాలి. పార్టీ ప్రతి ఒక్క అంశాన్ని నిశితంగా పరిశీలిస్తోంది. పాత-కొత్త వారిని కలుపుకుని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. ఏడాదిలో ఏం చేశాం.. ఏం చేయబోతున్నామనేది ప్రజలకు వివరించాలని అన్నారు. ఇందులో ప్రజల నుంచి వచ్చిన సమస్యలు కూడా పరిష్కారం కావాలిని అన్నారు. గత ఐదేళ్ల జరిగిన విధ్వంసం గురించి కూడా ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి,బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యన్ టిఆర్ భరోసా.పింఛన్ పంపిణి చేసిన ఎరిక్షన్ బాబు





**యర్రగొండపాలెం నవభూమి :**యర్రగొండపాలెం మండలం చిన్న బోయలపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్. భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమాన్ని చిన్న బోయలపల్లి గ్రామంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు . స్వయంగా పాల్గొని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లను పంపిణి చేశారు. కూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయకత్వంలో పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సచివాలయ ఉద్యోగుల ద్వారా ఉదయం 7 గంటల నుండే పంపిణి చేశామన్నారు. వృద్ధాప్య, వితంతు పింఛన్ దారులకు 4వేలు, విభిన్న ప్రతిభావంతులకు 6వేలు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, టీడీపీ కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు శంకుస్థాపన పాల్గొన్న నాయకులు



**ఉప్పలగుప్పం నవభూమి:**ఉప్పలగుప్తం పేరాయిచెరువు నుండి 1300 మీటర్లు మేరకు ఎమ్మెల్యేఅయితబత్తుల ఆనందరావు ఆదేశాలు మేరకు రోడ్డు మంజూరు అయింది మంగళవారం తారు రోడ్డు శంకుస్థాపనలో జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కడిమి చిన్నవరాజు, మాజీ ఎంపీపీ, జెడ్పిటిసి పెయ్యల విష్ణుమూర్తి,వైసిపి సీనియర్ నాయకులు చిక్కం బాలసుబ్రమణ్యం, తెలుగుదేశం సీనియర్ నాయకులు పేయ్యల దుర్గారావు, వార్డు సభ్యులు దోనీపాటి వేణు, పండు శ్రీనివాసరావు,గేడ్డం జాను, మూర్తి ధోనిపాటి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు


## పెరుగుగూడెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**దెందులూరు జూలై 1 నవభూమి** రైతులు కూటమి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకుంటూనే రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ భాష అన్నారు. మంగళవారం దెందులూరు మండలం పెరుగు గూడెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా పెరుగు గూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శ్రీనివాసరావు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పావులూరి దశరధరామయ్య రైతులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉద్యాన వన శాఖా అధికారి కే సంతోష్ లు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ పథకాలు సబ్సిడీలను వినియోగించుకుంటూ ముందు కు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎల్ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు

## పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

**మాడుగుల జూలై 2 నవభూమి** : మండలం లోని ముకుందపురం గ్రామం లో మంగళవారం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పింఛన్లు పంపిణీ చేశారు.సచివాలయం సిబ్బంది తో కలిసి ఇంటింటికీ వెళ్లి పించన్ లబ్ధిదారులకు బయోమెట్రిక్ తీసుకుని ఫించన్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తున్నట్లు చెప్పారు. సంక్షేమ పథకాలకు అభివృద్ధి కార్యక్రమాలే లక్ష్యం గా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేదల బాగుపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో సచివాలయం సిబ్బంది ప్రభుత్వ ఉద్యోగులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## కొల్లేరు సమస్యకు
# శాశ్వత పరిష్కారమే లక్ష్యం

- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి



**దెందులూరు జూలై 1 నవభూమి :**కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు జిల్లా కైకలూరు మండలం శృంగవరప్పాడులో కొల్లేరు ప్రాంత ప్రజల ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, కొల్లేరు పరిరక్షణ సమితి ప్రతినిధులతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తొలిసారి తాను కైకలూరు నియోజకవర్గం పర్యటనకు వచ్చిన సందర్భంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్దలు కొల్లేరు సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని ఎంపీ తెలిపారు. ప్రజల ఆశీస్సులతో ఎంపీగా విజయం సాధించిన అనంతరం కొల్లేరు ప్రాంత వాసుల సమస్యపై పూర్తి అవగాహన చేసుకున్నట్లు పేర్కొన్నారు. కొల్లేరు సమస్య పరిష్కారానికి నోచుకోదని, ఆ విషయంలో జోక్యం చేసుకోవద్దని కొందరు సన్నిహితులు తనను వారించినా, కొల్లేరు ప్రజలకు న్యాయం జరగాలని కోరుకున్న తాను వారి పక్షాన నిలబడినట్లు ఎంపీ స్పష్టం చేశారు. సమస్య ఎప్పటిలోగా పరిష్కారం అవుతుందనే నిర్దిష్టమైన గడువు తాను చెప్పలేనని, కొల్లేరు సమస్యకు మాత్రం శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఘంటాపథంగా తెలియజేశారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లగానే, మానవతా దృక్పథంతో కొల్లేరు ప్రజల సమస్యకు పరిష్కారం చూపుదామని భరోసా కల్పించాలని ఎంపీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ కొల్లేరు సమస్య అనే చిక్కుముడిని ఒక్కొక్కటిగా విప్పుకుంటూ ముందుకు వెళుతున్నట్లు ఎంపీ వెల్లడించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇటీవల కొల్లేరు ప్రాంతంలో పర్యటించిన సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీ ప్రతినిధులు కూడా సానుకూలంగానే నివేదిక సమర్పించారని ఎంపీ తెలిపారు. ఈ ప్రాంతంలో నెలకొన్న ఇతరత్రా సమస్యలను మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి వివరించనునట్లు ఎంపీ పేర్కొన్నారు. కొల్లేరు ప్రాంత వాసులు ధైర్యంగా ఉండాలని, కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాలు అండగా ఉన్నాయని, త్వరలోనే శుభవార్త వింటారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భరోసా కల్పించారు. అనంతరం కొల్లేరు ప్రాంత ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. తొలిసారి తమ గ్రామానికి వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు స్థానిక పెద్దలు, ప్రజాప్రతినిధులు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలు కప్పి సన్మానించారు. అంతకు ముందు శృంగవరప్పాడుకు చెందిన మహిళలు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు మంగళ హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతూ బ్రహ్మ రథం పట్టారు. అనంతరం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కొల్లేటికోటలో కొలువైన శ్రీశ్రీ పెద్దింటి అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.ఆయన వెంట దెందులూరు నియోజకవర్గ మహిళా నాయకురాలు కొల్లేరు సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి, పలువుర నాయకులు ఉన్నారు

# 1సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాదా

- 76ఏళ్ల వయసులో ముఖ్యమంత్రి చంద్రబాబు పడుతున్న కష్టం చూడాలన్న దగ్గుపాటి
- 46,4,37వ డివిజన్లలో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- జగన్ రెడ్డి పై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం



**అనంతపురం జూలై 01 నవభూమి** వైసిపిని 11 సీట్లకు పరిమితం చేసినా జగన్ రెడ్డికి ఇంకా బుద్ధి రాలేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 76 ఏళ్ల వయసులో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రం కోసం కష్టపడుతుంటే ఆయన మాత్రం రీకాలింగ్ అంటూ విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు. అనంతపురం నగరంలోని పలు కాలనీల్లో ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. 46, 4, 37వ డివిజన్లలో ఆయన ఇవాళ ఉదయం నుంచి పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, టిడిపి నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటికి కాలనీల్లో ఘన స్వాగతం లభించింది. ఇంటింటికీ వెళ్తూ పింఛన్ దారుల స్పందనను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక అర్బన్ నియోజకవర్గంలోని 22,600 పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 2లక్షల 80వేల మందికి 125 కోట్ల రూపాయల పింఛన్లు ఒకటవ తేదీన ఇంటి వద్దకు వచ్చి అందజేస్తున్నామన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైతే సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు దానిని గాడిలో పెడుతున్నారన్నారు. ఐదేళ్లలో ఒక్క ఇండస్ట్రీ తెచ్చావా, ఒక్క ఉద్యోగమైనా ఇచ్చావా అంటూ జగన్ ని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్లు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి ఐదు కీలక హామీలు నెరవేర్చారని గుర్తు చేశారు. పోలవరాన్ని నువ్వు పక్కన పెడితే ఏడాదిలోనే 14 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి.. మళ్లీ ఆ ప్రాజెక్టుకు ఊపిరి పోశారన్నారు. అమరావతితో మూడు ముక్కలాట ఆడితే ఈ సంవత్సర కాలంలోనే 40వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి రాజధానిని నిర్మిస్తున్నారన్నారు. 76ఏళ్ల వయసులో రాష్ట్రాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్ గా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కష్టం పడుతుంటే జగన్ మాత్రం విషం చిమ్ముతున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని
# విజయవంతం చేయండి

- 30రోజుల్లో కాదు 15రోజుల్లోనే పూర్తి చేసి నెంబర్ వన్‌గా నిలుద్దాం
- పార్టీ ప్రతి ఒక్క అంశాన్ని నిశితంగా పరిశీలిస్తోందన్న ఎమ్మెల్యే
- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపు




**అనంతపురం జూలై01 నవభూమి** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు-ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు అనంతపురం నియోజకవర్గ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. అర్బన్ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. డివిజన్, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, రాష్ట్ర, జిల్లా, నగర కమిటీలలోని నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ తొలి ఏడాదిలో మనం చేసిన అభివృద్ధి గురించి.. ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. నగరంలో 292 బూత్ లు ఉన్నాయని ప్రతి బురీత్ ఇన్ ఛార్జ్ దీనికి బాధ్యత తీసుకొని ముందుకెళ్లాలన్నారు. ప్రతిరోజు 30ఇళ్లకు తగ్గకుండా వెళ్లి.. ప్రతి ఇంట్లో మూడు నుంచి ఐదు నిమిషాలు సమయం కేటాయించాలన్నారు. మనం ఇప్పటివరకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి గురించి వివరించాలన్నారు. అలాగే గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం గురించి ఆ విధ్వంసం నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎలా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నది తెలియజేయాలన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే కూడా తెలుసుకోవాలని సూచించారు. డివిజన్ ఇన్చార్జులు బూత్ ఇన్చార్జిలతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు. అలాగే క్లస్టర్ ఇన్చార్జిలు కూడా ఇందులో పాల్గొనాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతిరోజు ఈ కార్యక్రమాలలో తాను కూడా పాల్గొంటానని వివరించారు. ప్రజల నుంచి వచ్చిన స్పందనను అలాగే ఎక్కడెక్కడ మనం పర్యటించామన్నది.. పార్టీ ఇచ్చిన యాప్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. మొత్తం ఈ కార్యక్రమాన్ని పార్టీ నిశితంగా పరిశీలిస్తోందని దీనిని పార్టీ నాయకులు గమనించాలని సూచించారు. అలాగే పాత, కొత్త నాయకులందరూ కలిసి సమన్వయంతో కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ సందర్భంగా జగన్ చెబుతున్న అబద్ధాల గురించి కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ జీవిత కాలం అబద్ధాలు చెబుతూనే ఉంటారని ఈ ఏడాది కాలంలోనే 9.50 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో తీసుకొచ్చారన్నారు. 8లక్షల 50 వేల ఉద్యోగాలు యువతకు ఇచ్చారన్నారు. మన జిల్లాలో 35వేల మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చాయన్నారు. రాప్తాడులో వైసిపి నాయకులు జాకీ పరిశ్రమను వెళ్లగొడితే అదే స్థానంలో రేమండ్ పరిశ్రమను తీసుకొచ్చారని దీని ద్వారా 5వేల మందికి ఉపాధి కూడా కల్పించాలన్నారు. గత ఐదేళ్లలో రౌడీ షీటర్, గంజాయి వంటి వాటితో క్రైమ్ రేట్ ఏ విధంగా ఉంది.. ఇప్పుడు వాటిని పూర్తిగా నియంత్రించి నేరాలను ఎలా తగ్గిస్తున్నారన్నది తెలియజేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీల సంక్షేమం కోసం 45 వేల కోట్లు కేటాయింపులు వంటి అంశాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు.



## సమస్యలు పట్టని డీఈఓ?!... అదేమంటే ఆయన బాగా బిజీ



**నెల్లూరు- నవభూమి :** పాఠశాలల్లో సమస్యలు ఉన్నాయి పరిష్కరించండి అంటూ వెళ్ళిన విద్యార్థుల తల్లిదండ్రులకు డిఈఓ నుండి వింతైన అనుభవం ఎదురైంది. మండల, డివిజనల్ స్థాయి అధికారులు ఎలా పట్టించుకోవడం లేదని జిల్లా విద్యాశాఖ అధికారైన పట్టించుకుంటాడని ఆయన దగ్గరకు వెళ్ళితే సరైన స్పందన లేదని, సమస్యలను చెప్పటానికి వినే సమయం కూడా డిఈఓ కి లేకపోవడం ఆశ్చర్యపోవల్సిన పరిస్థితిగా ఉందని కొందరు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారికి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలతో పాటు ప్రైవేట్ పాఠశాలపై పర్యవేక్షణ వుంటుంది. వారి కింద డిప్యూటీ డిఈఓ, వీరి కింద ఎంఈఓ ల పర్యవేక్షణ వుంటుంది. మండల స్థాయిలో ఎవరూ పట్టించుకోక పోతేనే జిల్లా అధికారిని కలిసి సమస్యలు చెప్పి పరిష్కరించుకుంటారు. అయితే పాఠశాలల లోపల లోపాలు అనేకం ఉన్నాయని వాటిని పరిష్కరించాలని, విద్యార్థుల విద్య అంతంత మాత్రం గానే ఉందని, కొంత మంది ఉపాధ్యాయుల భోధన కూడ సరిగా లేదని, ఎక్కువ శాతం కాలయాపన చేస్తున్నారని చెబుతున్నా కనీసం వినడానికి కూడా వారికి టైం లేనట్లు తల వంచుకుని వ్రాసుకుంటూ ఉన్నారని, చివరికి ఏమి విన్నారో ఏమోగాని సరే మళ్ళీ కలుద్దాం అనడంలో ఆంతర్యం ఏమిటో అని వారు బాధను వ్యక్తం చేస్తున్నారు. బాత్రూంలు సరిగ్గా లేవని, కనీసం వాటర్ కూడ లేకపోవడంతో నెల్లూరు జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకు వెళ్ళేందుకు ప్రయత్నం చేసినా ఉపయోగం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సార్ గారు రెండు నిమిషాలు ఏదో ఫైల్ చూసుకుంటూ బిజీగా ఉన్నాను అంటూ కుర్చీలో నుంచి లేచి వెళ్ళిపోయారని వారు తెలిపారు. నెల్లూరులోని జిల్లా అధికారులను కలవాలంటేనే తల ప్రాణం తోకకు వచ్చినట్లు ఉంటుంది. అటువంటిది వీరిని కలవ లేక కలిస్తే ఇది పరిస్థితి. సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని నలుమూలల నుండి వచ్చేవారుంటారు. ఆయన చేసిన పనికి ఇది నీకు తగునా అని జిల్లా విద్యాశాఖ అధికారిని పలువురు ప్రశ్నిస్తున్నారు. కాళ్ళు కాళ్ళు కొట్టుకుంటూ అంత దూరం వెళ్ళితే ఇదేనా మీరు చేసే న్యాయం అంటూ ఆవేధనను వ్యక్తం చేస్తున్నారు. కొన్ని పాఠశాలలో టీచర్లు ఆలస్యంగా రావడం, పిల్లల చేత పని చేయించుకోవడం, టిఫిన్ తెప్పించు కోవడం, బైట నుండి సైకిల్ పై నుండి బబుల్ వాటర్ తెప్పించు కోవడం ఇలా ఒకటి కాదు రెండు కాదు రకరకాల పనులు చేపించుకుంటున్నారు. చదువు చెప్పుతారేమోగాని ఏ మాత్రం నేర్పించరు. చదువు లేకపోయినా పర్వాలేదు అందరూ పాస్ అవ్వాల్సిందే అని అధికారులు గతంలో చెప్పినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిని బట్టి గమనిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులు, వివరాలు కాగితంపై ఉత్తిత్తి లెక్కలు, దొంగ రిపోర్ట్ లు పంపిస్తున్నారేమోనని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు, రాష్ట్ర మంత్రి స్పందించి ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కరించలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## దెందులూరు విజయ నగేష్ కాలేజీలో ఘనంగా డాక్టర్స్ డే



**దెందులూరు జులై 1 నవభూమి** దెందులూరు.ఆర్ అండి స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లిలో లినేషనల్ డాక్టర్స్ డేలి ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థిని లిజి .ఫాతిమాలి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై ఒకటవ తేదీన నేషనల్ డాక్టర్స్ డేని జరుపుకుంటాము .దేశం కోసం శ్రమించే వైద్యులను గౌరవించడం ,వారి త్యాగాలను గుర్తించడం ఈ కార్యక్రమ యొక్క ముఖ్య ఉద్దేశం, అదే విధంగా డాక్టర్ బిధాన్ చంద్రారాయ్ జయంతిని మనం ఈ డాక్టర్స్ డే గా నిర్వహిస్తున్నాము. చంద్రారాయ్ గొప్ప వైద్యుడు, ప్రజా ఆరోగ్య సంరక్షణలో మార్గదర్శకులు .పశ్చిమ బెంగాల్లో 1882 జులై 1 జన్మించారు .ఇండియన్ మెడికల్ అసోసియేషన్, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలకు విశేష కృషి చేశారు .2025 యొక్క థీమ్ మాస్క్ వెనుక: వైద్యులకు వైద్యం చేసేది ఎవరు? ఆరోగ్య సంరక్షకులు, నీపుణులు ఎదుర్కొంటున్న మానసిక ,భావోద్వేగా సమస్యలను ఈ థీమ్ హైలెట్ చేస్తుంది .ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు బిధాన్ చంద్ర రాయ్‌లి కి నివాళులు అర్పించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీ


**దర్శి, జూలై 1 (నవభూమి)** కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం మార్టూరు మండలం ఇసుక దర్శి గ్రామంలో ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లను పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి వారికి పింఛన్లు అందించారు. ఎమ్మెల్యే ఏలూరితో పాటు ప్రముఖ విక్రమ్ నారాయణతో కలిసి పెన్షన్లు పంపిణీ చేశారు. కొద్దిసేపు వారితో ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూపేదల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతినెల పెన్షన్ ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వృద్ధులకు ఎన్టీఆర్ పెన్షన్లు భరోసాగా నిలుస్తున్నాయన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ మొత్తాన్ని పెంచడంతోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అంతకు ముందు రెండు నెలల పింఛన్ బ్యాలెన్స్ ను కూడా కలిపి అందజేశామని గుర్తు చేశారు. ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.





నవభూమి
www.navabhoomi.in
7
హైదరాబాద్
బుధవారం
02, జూలై,2025

## కూటమి ప్రభుత్వంలో పేదలకు నిజమైన భరోసా



**బాపట్ల - నవభూమి :** ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా కూటమి ప్రభుత్వంలో పేదలకు నిజమైన భరోసా లభిస్తోందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. మంగళవారం బాపట్ల మండలం లోని మర్రిపూడి, పూండ్ల,గోపాపురం గ్రామాలలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా లబ్ధి పొందుతున్న వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో మంచానికి పరిమితమైన వాళ్ళ ఇళ్ళకు వెళ్లి పింఛన్లు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా పేదలకి ఏంతో లబ్ధి చేకూర్చుతున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా అనారోగ్యంతో మంచానికి పరిమితమైన వాళ్ళు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, డప్పు కళాకారులు, మత్స్యకారులు, కళాకారులు, ఒంటరి మహిళలు, కల్లు గీత కార్మికులు, చర్మ కళాకారులు, ట్రాన్స్ జెండర్లు, చేనేత కార్మికులు, తదితర విభాగాల్లో పేదలకు కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు అధికారంలోకి రాగానే పెంచి అమలు చేస్తూ తమది పేదల పక్షపాత ప్రభుత్వం అని నిరూపించుకుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో శాసన సభ్యులు తో పాటు తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.ఓ.సలీమా,ఎం.పి.డి.ఓ బాబురావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బొంతు శివ స్వామి రెడ్డి, బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు,టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కాగిత నాగభూషణ కుమారి, పి.ఆర్.ఎ.ఈ మోహన్ రావు, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో పేదలకు ఆర్థిక భద్రత







**అద్దంకి, జూలై 1(నవభూమి)** ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక భద్రత కలుగుతుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన అద్దంకి నియోజకవర్గంలోని కొరిశపాడు మండలం దైవాలరావూరు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు ప్రారంభం, శంకుస్థాపనలు చేశారు.గ్రామాల్లో అభివృద్ధికి కూటమి సంకల్పం రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, డ్రెయిన్‌లను ప్రారంభించిన మంత్రి, జల జీవన్ మిషన్ కింద రూ. 86.80 లక్షలతో చేపట్టనున్న తాగునీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేశారు. పలు గ్రామాల్లో పర్యటించి ప్రజలతో ముచ్చటించిన ఆయన, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరాలు తెలుసుకున్నారు.పింఛన్లకు రూ.34 వేల కోట్ల వ్యయం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 63 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుతున్నాయని, వీటి పంపిణీకి ప్రభుత్వం ఏటా రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తోందని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం పాలనలో రాష్ట్ర ఖజానాపై భారం పడినా, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలపై కట్టుబడి పింఛన్లను పెంచిందన్నారు.ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకం దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ జరుగుతోందని, తల్లికి వందనం పథకం కింద చదువుకునే పిల్లల తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేశామని మంత్రి తెలిపారు. ప్రతి హామీని అమలు చేసే దిశగా ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు.గ్రామీణ రోడ్ల అభివృద్ధికి రూ.860 కోట్లు గత ప్రభుత్వ హయాంలో గుంతలతో శిథిలమైన రోడ్ల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, కేవలం ఆరు నెలల్లోనే రూ.860 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో సీసీ, తారు రోడ్లను నిర్మించామని తెలిపారు.పొగాకు రైతులకు శుభవార్త ఇటీవల పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కొరిశపాడు మండలంలో త్వరలోనే ప్రత్యేక కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల స్థాయి నాయకులు, కూటమి కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## రేపు ఉరవకొండ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

**విడపనకల్-నవభూమి:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉరవకొండ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త,మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ,రాయలసీమ వైసిపి యువజన విభాగం జోనల్ అధ్యక్షుడు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువనేత వై.ప్రణయ్ రెడ్డి పర్యవేక్షణలో బుధవారం ఉదయం 10:30గంటలకు ఉరవకొండ పట్టణంలోనే వీరశైవ కళ్యాణ మండపం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరుగును.ముఖ్య అతిథులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సతీష్ రెడ్డి,అనంతపురం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి,అనంతపురం పార్లమెంట్ అబ్జర్వర్ నరేష్ కుమార్ రెడ్డి హాజరవును.కావున విడపనకల్ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ కమిటీల సభ్యులు,రాష్ట్ర,నియోజకవర్గ,జిల్లా కమిటీ సభ్యులు,ఎంపీటీసీలు,సర్పంచులు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పేరుపేరునా ప్రతిఒక్కరు హాజరు కావాలని విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతి భీమిరెడ్డి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుబ రమేష్,మండల ఉపాధ్యక్షుడు బోయ నాగేంద్ర,వైసిపి సీనియర్ నాయకుడు కరణం భీమిరెడ్డి పిలుపు.

## వైఎస్ జగన్‌ను కలిసిన చెంచయ్య

**బాపట్ల - నవభూమి :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కొక్కిలిగడ్డ చెంచయ్య వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బాపట్ల జిల్లాలో పరిస్థితులను జగన్‌కు చెంచయ్య వివరించారు. ఇటీవల చేపట్టిన యువత పోరును బాపట్ల జిల్లా కేంద్రంలో నవంర్థవంతంగా నిర్వహించారని రానున్న కాలంలో మరింతంగా యువత కోసం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల కోసం ప్రజల తరుపున పోరాటం చేయాలని జగన్ సూచించినట్లు చెంచయ్య తెలిపారు.



## హైకోర్టులో రిట్..
# రేపటిలోగా ఫటా ఫట్

- ఎంఎల్ఏకు ఎస్సీ చుక్కలు!
- పిటిషన్ మీద ఏం చెబుతారు?
- జీపిని ప్రశ్నించిన న్యాయమూర్తి
- రేపటిలోగా సమాధానం చెప్పండి
- మేసా డేవిడ్,రీజినల్ కో ఆర్డినేటర్








**ఆదోని,జూల్కై1(నవభూమి ప్రతినిధి):** ఆదోని ఎంఎల్ఏ పార్థసారథి, తెదేపా నాయకురాలు గుడిసె క్రిష్ణమ్మల మీద పోలీసులు ఎస్.సీ. కేసు నమోదు చేయకపోవడంతో ధణాపురం సర్పంచ్ చంద్రశేఖర్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు)లో రిట్ పిటిషన్ (నం:16125/2025) దాఖలు చేశారు. ఇందులో రాష్ట్ర హోం ప్రిన్సిపల్ సెక్రటరీ, రాష్ట్ర డిజిపి, కర్నూలు జిల్లా ఎస్.పీ, ఆదోని డీఎస్పీ, ఆదోని రూరల్ పోలీసు స్టేషన్ సీఐ, స్టేషన్ హౌస్ ఆఫీసర్‌లను ప్రతివాదులుగా చేర్చారు. ఈ కేసు పూర్వపరాలను నవభూమి ప్రతినిధి మేసా డేవిడ్ సేకరించి అందిస్తున్న ఆసక్తికరమైన వార్త కథనమిది. ఆదోని మండలం ధణాపురం గ్రామంలో "ప్రజలతో పార్థసారథి" అనే కార్యక్రమం ఆ ఊరి గుడి మీద జరుగుతోంది. స్థానిక గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ లేకపోవడాన్ని గమనించిన ఎంఎల్ఏ వేదిక మీదకు రావాల్సిందిగా ఆయన ఆహ్వానించారు. ఐతే సదరు సర్పంచ్ రావడానికి సంశయిస్తుండగా ఎంఎల్ఏ పక్కనే ఉన్న తెదేపానాయకురాలు గుడిసె క్రిష్ణమ్మ ఎంఎల్ఏతో మాట్లాడుతూ సదరు సర్పంచ్ ఎస్.సీ. అని తెలిపింది. ఏంటీ ఆయన క్రిష్టయన్ నా లేక ఎస్.సీ. నా అంటూఎంఎల్ఏ అడగడం, మళ్లీ గుడిసె క్రిష్ణమ్మ జోక్యం చేసుకుంటూ సర్పంచ్ చంద్రశేఖర్ ఎస్.సీ. అంటూ బహిరంగంగా తెలిపింది. వెంటనే వచ్చి తమ కాళ్లవద్ద కూర్చోమని సర్పంచ్‌ను ఎంఎల్ఏ ఆహ్వానించారు. దీంతో ఒక్కసారిగా దళిత సంఘాలు భగ్గుమన్నాయి. మనస్థాపం చెందిన సర్పంచ్ చంద్రశేఖర్‌కు దళిత సంఘాలన్నీ అండగా నిలిచాయి. జిల్లా వ్యాప్తంగా ఉద్యమం..ధర్నాలు..నిరసన కార్యక్రమాలు మొదలయ్యాయి. రోజులు గడిచిపోతున్నాయి. దళిత సంఘాల నిరసన జ్వాలలు ఉవ్వెత్తున ఎగిసి పడుతున్నాయి. కర్నూలు జిల్లా పరిషత్ భవనంలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో దళిత సభ్యులుఎంఎల్ఏ పార్థసారథిని నిలదీశారు. సమావేశం వెలుపల కలెక్టర్‌ను అడ్డుకున్నారు. తమకు న్యాయం చేయాలంటూ కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఎస్.పీ నుంచి పూర్తి సమాచారం తెప్పించుకొని కేసు ఎందుకు రిజిస్టర్ చేయలేదో తెలుసుకుంటానని కలెక్టర్ హామి ఇచ్చారు. ఐనా రోజులు గడిచిపోతున్నా తమకు న్యాయం జరగకపోవడంతో దళిత సంఘాలు సుప్రీంకోర్టు, హైకోర్టు సీనియర్ న్యాయవాది బి.పురుషోత్తమ రెడ్డిని కలిసి న్యాయ సలహా అడిగారు. ధణాపురం సర్పంచ్ చంద్రశేఖర్ హైకోర్టును ఆశ్రయించారు.ఉద్దేశపూర్వకంగా వారిరువురు తనను బహిరంగంగా ప్రజల ముందు అవమానించడంతో ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్ యాక్ట్ 1989 అండర్ సెక్షన్ 3(1)(ఆర్) కింద ఎంఎల్ఏ పార్థసారథి మీద, గుడిసె క్రిష్ణమ్మ మీద పోలీసులు ఎస్.సీ. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం లేదని, ఆ ఫిర్యాదు మీద తనకు ఇంత వరకు ఎఫ్.ఐ.ఆర్ కాపీని కూడా పోలీసులు ఇవ్వలేదని రిట్‌లో పేర్కొన్నాడు. ఎంఎల్ఏ వత్తిడి మీద పోలీసులు స్పందించకపోవడం మూలంగానే తాను న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని సర్పంచ్ రిట్ పిటీషన్‌లో పేర్కొన్నారు. ఆయన రిట్ పిటీషన్‌ను స్వీకరించిన ఉన్నత న్యాయస్థానం సోమవారం విచారణ మొదలుపెట్టింది. రిట్‌లో పిటీషనర్ లేవనెత్తిన పలు అంశాలన్నింటి మీద సమాధానం చెప్పాల్సిందిగా జీ.పి. (గవర్నమెంటు ప్లీడర్)ని న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్ ఆదేశించారు. చర్యలు చేపడతారా లేదా? ఎటువంటి చర్యలు తీసుకున్నారో సమాధానం చెప్పడానికి ఈ నెల మూడో తేదీ వరకు అనగా రేపటివరకు జి.పి.కి న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్ గడువును ఇచ్చారు. ప్రివెన్షన్ అట్రాసిటీ చట్టం 1989 సెక్షన్ 18(ఏ) కింద ఫిర్యాదుదారుడి ఇచ్చిన ఫిర్యాదు మీద ప్రాథమిక విచారణ గాని, కేసును రిజిస్టర్ చేయడానికి ఉన్నతాధికారుల అనుమతి గాని అక్కర్లేదు అని స్పష్టంగా చట్టం చెబుతున్న పోలీసులు మాత్రం కేసు రిజిస్టర్ చేయడం లేదని పిటీషనర్ తన రిట్‌లో పేర్కొన్నాడు. జిల్లా ఎస్పీ మొదలుకొని ఆదోని రూరల్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ వరకు ఉద్దేశపూర్వకంగా తన ఫిర్యాదు మీద కేసు రిజిస్టర్ చేయడం లేదని పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా గనుక వారు కేసును రిజిస్టర్ చేయకపోతే ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ 1989 చట్టం కింద వారు కూడా శిక్షార్హులేనని పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగా కేసును నమోదు చేయడంలో పోలీసు అధికారులు గనుక అలసత్వం వహిస్తే ఈ చట్టం కింద ఆరు నెలలు జయిలు లేదా మరో ఆరు నెలల వరకు పొడిగింపు జైలు శిక్షకు పాత్రులవుతారని రిట్‌లో పేర్కొన్నారు. ఎంఎల్ఏ వత్తిళ్ల మధ్య స్థానిక పోలీసులు సరిగా విచారణ చేయరని కనుక ఈ కేసును సీఐడీ విభాగానికి బదిలీ చేయాలని కూడా పిటీషనర్ న్యాయమూర్తిని అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో కేసు పూర్వపరాలను విన్న న్యాయమూర్తి మాట్లాడుతూ పిటిషనర్ ఫిర్యాదు మీద సమాధానం రేపటి లోగా చెప్పాల్సిందిగా జీ.పీ.(గవర్నమెంటు ప్లీడర్)ని ఆదేశించారు. మరి రేపు గవర్నమెంటు ప్లీడర్ ఏం సమాధానం చెబుతారో వేచి చూడాలి. ఇంతకూ గవర్నమెంట్ ప్లీడర్ ఏమని సమాధానం చెబుతారు? ఎంఎల్ఏ పార్థసారథి, గుడిసె క్రిష్ణమ్మల మీద కేసు రిజిస్టర్ చేసామని చెబుతారా? లేక చేయలేదని చెబుతారా? చేయలేదని చెబితే న్యాయమూర్తి ఏమని ఆదేశిస్తారు? వీటన్నింటి మీద సమాధానాలు తెలుసుకోవాలంటే రేపటి వరకు వేచి చూడాల్సిందే. అంతవరకు ఎడతెగని సస్పెన్స్ భరించాల్సిందే! మొత్తం మీద ఈ కేసు రేపు అటో..ఇటో ఫటా ఫట్ తేలిపోనుంది.

## లోకేష్ రాజ్యాంగం అమలు చేస్తామంటే కుదరదు






**అనంతపురం జూలై 01 నవభూమి బ్యూరో** కళ్యాణదుర్గంలో వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆధ్వర్యంలో వైసీపీ విస్రృత స్థాయి సమావేశం నిర్వహించారు.కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, తలారి రంగయ్య, ఇతర నేతలు.. పాల్గొన్నారు.వైసీపీ చేపట్టిన 'రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో' పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనంతపూర్ పార్లమెంటు అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య లు మాట్లాడుతూ హామీలు ఇవ్వడం.. అధికారంలోకి వచ్చాక విస్మరించడం చంద్రబాబుకు అలవాటే. 2014లోనూ అనేక హామీలిచ్చి తర్వాత ఏవీ అమలు చేయలేదు. మహిళా సంఘాల రుణాలు రద్దు చేస్తామని మోసం చేశారు. 2024 ఎన్నికల్లో కూటమి నాయకులు అనేక హామీలు ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేదాకా వైసీపీ పోరాటం చేస్తుంది. మండల స్థాయిలో కూడా 'రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమాన్ని చేపట్టాలి. ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వ మోసాలను వివరించాలి.2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయ్యాక కళ్యాణదుర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. కూటమిని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు. ఎవరూ భయపడొద్దు.తెలుగుదేశం పార్టీ నేతలతో సహా అన్యాయంగా కేసులు నమోదు చేస్తున్న పోలీసులపైనా పోరాటం చేస్తాం. అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా లోకేష్ రాజ్యాంగాన్ని అమలు చేస్తామంటే కుదరదు.కళ్యాణదుర్గం నుంచి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మద్యం వ్యాపారం ఎక్కువైంది. వందల కొద్దీ బెల్ట్ షాపులు వెలిశాయి. మనం సంక్షేమం అందించడం కోసం పోటీ పడితే.. ఈ రోజు అవినీతిలో కూటమి నేతలు పోటీ పడుతున్నారు.కళ్యాణదుర్గం నియోజకవర్గానికి హంద్రీనీవా నీరు తెస్తామని హామీ ఇచ్చి ఏడాది గడిచినా మాటలతో కాలం వెళ్లదీస్తున్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది. వైసీపీ విజయమే లక్ష్యంగా పని చేయండి. పార్టీలో పదువులు తీసుకున్న వాళ్లంతా చిత్తశుద్ధితో పని చేయాలి.అధికార పార్టీ నేతల అవినీతి, దౌర్జన్యాలపై అందరూ మాట్లాడాలి. ఆర్డిటి పరిరక్షణ కోసం తాను పాదయాత్ర చేశానని అయితే పాదయాత్ర ముగిసేలోపు ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ అవుతుందని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నేతలు చెప్పిన ఇంతవరకు. ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కాలేదని కేంద్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ చేయాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఉమామహేశ్వర నాయుడు, తిప్పే స్వామి, చందన శివాజీ, ప్రియాంక అనుదీప్ వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు వెన్నుపోటు పొడవడం
# చంద్రబాబుకు అలవాటే

- చంద్రబాబుకు జగన్ ఫోబియా పట్టుకుంది
- కార్యకర్తలు భయపడద్దండి అండగా ఉంటాం
- గుంతకల్లు విస్తృతస్థాయి సమావేశంలో అనంతపురం వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి
- అవినీతికి కేరాఫ్ అడ్రస్ కూటమి ప్రభుత్వం




**అనంతపురం జూలై 01నవభూమి బ్యూరో** గుంతకల్లులో వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో విస్రృత స్థాయి సమావేశం నిర్వహించారు.రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో' పోస్టర్లు ఆవిష్కరించిన వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్ తదితరులు పాల్గొన్నారు.'చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ..' కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూగుంతకల్లులో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీ అధికారంలోకి వస్తుంది. రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలవడమే లక్ష్యంగా పని చేయాలి. 2029లో అధికారంలోకి రాగానే పొలిటికల్ గవర్నెన్స్ ఉంటుంది. ఇది జగన్ మాట. అధికారం కోసం కాదు.. ప్రజలకు మంచి చేయడం కోసం మన పార్టీని అధికారంలోకి తీసుకురావాలి.2024 ఎన్నికల్లో మనకు 40 శాతం ఓట్లు వచ్చాయి. 11 సీట్లే వచ్చాయి. కానీ ఎక్కడా కుంగిపోలేదు. ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాం. రైతాంగం సమస్యలు, విద్యుత్ చార్జీల పెంపు, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఆందోళనలు చేశాం.ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం.. అధికారంలోకి వచ్చాక వెన్నుపోటు పొడవడం చంద్రబాబుకు అలవాటు. కూటమి విజయం సాధించి ఏడాది పూర్తయిన సందర్భంగా చంద్రబాబు మోసాలను వివరిస్తూ "వెన్నుపోటు దినం" కూడా చేశాం. చంద్రబాబు ఎన్నికల ముందు సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలు ఇచ్చారు. ఈ పథకాల విలువ అక్షరాలా రూ.81 వేల కోట్లు. ఏడాదిగా ఈ ప్రభుత్వం ప్రజలకు రూ.81 వేల కోట్లు బకాయి ఉంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయడం వల్లే తల్లికి వందనం పథకాన్ని అమలుల్లోకి తెచ్చారు. అది కూడా పూర్తి స్థాయిలో అందించలేదు.హామీలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు. చంద్రబాబుకు జగన్ ఫోబియా పట్టుకుంది. అందుకే జగన్‌ను, వైఎస్ఆర్‌సీపీని భూస్థాపితం చేస్తానంటున్నాడు. పడుకున్నా.. నిద్రలేచినా చంద్రబాబుకు జగనే గుర్తుకొస్తున్నాడు. జగన్నామస్మరణ చేయనిదే చంద్రబాబుకు పొద్దుగడవదు. కేసులుకు ఎవరూ భయపడొద్దు.. గుంతకల్లు ఎమ్మెల్యే జయరాం గతంలో జగన్ మంత్రివర్గంలో పని చేశారు. కానీ నేడు వైసీపీ కార్యకర్తలను బెదిరిస్తున్నారు. జయరాంను కర్నూలులో కొడితే గుంతకల్లులో పడ్డారు. ఇక్కడ కొడితే ఆలూరు కాదు.. రాజకీయంగా ఎక్కడా స్థానం ఉండదు. కార్యకర్తలు ఎవరూ భయపడొద్దు. విభేదాలు ఉంటే పక్కన పెట్టండి. పోలీసుల బెదిరింపులకూ ఎవరూ భయపడొద్దు. చట్టం అందరికీ వర్తిస్తుంది.ప్రజాస్వామ్యపద్ధతిలో ఎంతవరకైనా వెళ్తాం. అధికార పార్టీ నేతలు పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని వెళ్తున్నారు. భవిష్యత్‌లో పోలీసులపై కేసులు పెడతాం. మీరు చేసే అన్యాయాలపై కేసులు పెడతాం. మిమ్మల్ని కూడా కోర్టుకు లాగుతాం. పోలీసులు మీ విధులను సక్రమంగా నిర్వర్తించండి. ఎస్పీ, డీఐజీలు చెప్పినట్టు పోలీసులు నడుచుకోవాలి. అంతేగానీ ఎమ్మెల్యేలు చెప్పినట్లు కాదు..రాష్ట్రంలో టీడీపీ ఎమ్మెల్యేలు మద్యం వ్యాపారాల్లో మునిగిపోతున్నారు. బెల్టు షాపులు విచ్చలవిడిగా పెట్టారు. చివరకు చిన్న పిల్లలను కూడా మద్యానికి బానిస చేస్తున్నారు. గుంతకల్లు నియోజకవర్గంలోని ఒక్కో మండలంలో ఒక్కో షాడో ఎమ్మెల్యేను పెట్టుకుని అధికారం చలాయిస్తున్నారు.కూటమి నాయకులు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్ధానాలు ప్రజలకు వివరించాలి. జగన్ పాలనకు, చంద్రబాబుకు మధ్య తేడాను తెలియజేయాలి. జగన్ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం అటకెక్కించింది. ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేయాలి.పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి అందరూ పని చేయాలి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా మనమంతా కలిసికట్టుగా ముందుకెళ్దాం.




## మాడుగులలో డోర్ టు డోర్ కాంపెయిన్ శిక్షణ కార్యక్రమం




**మాడుగుల జులై 2 నవభూమి :** మండల కేంద్రం మాడుగుల లో మంగళవారం సుపరిపాలన తొలి అడుగు , డోర్ టు డోర్ కాంపెయిన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుపరిపాలన తొలి అడుగు గురించి కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలన గురించి వివరించాలి అని అన్నారు.ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించాలని సూచించారు.

## ఘనంగా యేసోబు జన్మదిన వేడుకలు

**బాపట్ల - నవభూమి :** బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ జన సైనికుడు సంగీత యేసోబు జన్మదిన సందర్భంగా పటేల్ నగర్ ఫస్ట్ లైన్ నందు గల జనసేన పార్టీ ఆఫీస్ నందు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి,కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల నియోజకవర్గ జనసైనికులు పసుపులేటి మహేష్, కామిశెట్టి సాయిబాబు,అంకిరెడ్డి అనూష్ కుమార్, కంచర్లపల్లి నరేంద్ర, దండుప్రోలు కిషోర్ తదితరులు పాల్గొన్నారు





# 'రాజకీయ రౌడీ'లతో ప్రమాదం: చంద్రబాబునాయుడు

**రాజమహేంద్రవరం-నవభూమి:** 'నేను ఇవాళ నేరస్థుడితో రాజకీయం చేయాల్సి వస్తోంది. పిల్లలకు పెళ్లిళ్లు చేసేటప్పుడు ఎన్ని ఆలోచిస్తాం.. ఏడు తరాలు ఆరా తీస్తాం. మరి ఒక నేతను ఎన్నుకునేటప్పుడు గుడ్డిగా ఓటేస్తారా? ప్రజలు ఆలోచించాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. కులం, మతం, తప్పుడు సమాచారాన్ని నమ్ముకుంటే భవిష్యత్ మృగ్యమవుతుందని హెచ్చరించారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం పరిధిలోని మలకపల్లి గ్రామంలో మంగళవారం మార్గదర్శులు-బంగారు కుటుంబాల పేరిట జరిగిన ప్రజావేదికపై ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఒకప్పుడు రాజకీయాల్లో రౌడీలు ఉండేవారు కాదన్నారు. ఇవాళ రాజకీయాల్లోకి రౌడీలు వస్తున్నారని.. నేతలు కూడా అవుతున్నారని..ఇది చాలా ప్రమాదకరమని ఆందోళన వ్యక్తంచేశారు. తాను ప్రతీ అడుగూ ఆచితూచి వేస్తానని.. అలాంటి తననే 2019 ఎన్నికల ముందు వివేకా హత్య విషయంలో మోసం చేశారని చెప్పారు. వివేకా గుండెపోటుతో చనిపోయారని జగన్ టీవీలో ప్రచారం చేస్తే తానూ నమ్మానన్నారు. 'మర్నాడు సాక్షి పేపరులో నా చేతిలో కత్తిపెట్టి నారాసుర రక్తచరిత్ర అని రాయించారు. ముఖ్యమంత్రినైనా నాడు నిస్సహాయుడినయ్యాను. ఆరోజే నిందితులను అరెస్టు చేసి ఉంటే రాష్ట్రానికి మేలు జరిగేది..' అని వ్యాఖ్యానించారు. ప్రతినెలా మొదటి తారీఖును అందరూ గుర్తు పెట్టుకుంటున్నారు. అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎన్‌డీఏ నేతలు, కార్యకర్తలూ ఆ రోజు ప్రజాసేవలో నిమగ్నమవుతున్నారు. ఒకటో తేదీన నిద్రలేచిన వెంటనే గ్రామాలన్నీ ఆనందంగా ఉంటున్నాయి. కళకళలాడుతున్నాయి.

## ఎన్ని ఆంక్షలు పెట్టినా... మాజీ సీఎం జగన్ నెల్లూరుకు రావడం ఖాయం



**నెల్లూరు,జులై 1,(నవభూమి)::**మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి.. నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్న మాజీ మంత్రి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డిని,ఆయన కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇవ్వడానికి.. జూలై 3వ తేదీన నెల్లూరు జిల్లాకి వస్తున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హెలిప్యాడ్ ల్యాండింగ్ అయ్యే స్థలానికి అడుగడుగునా.. కూటమి నేతలు ఆంక్షలు విధిస్తూ.. అడ్డుకుంటున్నారని.. ఎన్ని ఆంక్షలు విధించిన.. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెల్లూరుకి జూలై 3వ తేదీ రావడం ఖాయమని మాజీ మంత్రి,రాష్ట్ర వైసీపీ పీఏసీ సభ్యులు,రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.నెల్లూరు నగరంలోని మాజీ మంత్రి,రాష్ట్ర వైసీపీ పీఏసీ సభ్యులు,రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ ఎన్నో పర్యటనలు చేశారని.. ఆ సమయంలో వారికి ఎక్కడ కూడా ఆంక్షలు పెట్టలేదని ఈ విషయాన్ని కూటమి నేతలు తెలుసుకోవాలన్నారు.మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి.. నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని ములాఖత్ అవ్వడానికి జూలై 3వ తేదీన నెల్లూరు జిల్లాకి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వస్తున్నారన్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హెలిప్యాడ్ ల్యాండింగ్ స్థలానికి అధికారులు అనుమతులు ఇవ్వకుండా.. కూటమి ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరించడం సరికాదని విమర్శించారు. జగన్ కి వస్తున్నా ప్రజల ఆదరణ చూసి కూటమి ప్రభుత్వం ఓర్చుకోలేకపోతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనల్లో ప్రజలు స్వచ్ఛందంగా రావడం లేదని.. డబ్బులు ఇచ్చి ప్రజలను రప్పించుకుంటున్నారని ఆరోపించారు.అదే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏ జిల్లాలో పర్యటన చేసిన.. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి.. జగన్మోహన్ రెడ్డికి అడుగడుగునా ఘన స్వాగతం పలుకుతున్నారు. జగన్మోహన్ రెడ్డికి వస్తున్న ప్రజల ఆదరణ చూసి.. కూటమి నేతల గుండెల్లో రైలు పరిగెస్తున్నాయన్నారు.రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు.కూటమి ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారన్నారు.నెల్లూరు జిల్లాకి జూలై 3వ తేదీన నెల్లూరు సెంట్రల్ జైల్ మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ములాఖత్ కి విచ్చేయుచున్న మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి.. నెల్లూరు జిల్లా వైసీపీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి.. జగన్మోహన్ రెడ్డికి ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## చంద్రబాబు ప్రత్యేక చొరవతోనే ఏపి అభివృద్ధి సాధ్యం



**అనంతపురం జూలై 01 నవభూమి** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చొరవతో ఆంధ్ర ప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గంలో బుధవారం నుంచి నిర్వహించే సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో అమలు జరుగుతున్న అమరావతి రాజధాని పోలవరం నిర్మాణం తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు దేశానికి ఆంధ్రప్రదేశ్ రోల్ మోడల్ గా నిలుస్తుందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో టిడిపి కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ,కష్టాలను ఎదుర్కొన్నారని అలాంటి పరిస్థితులు మళ్లీ రాష్ట్రంలో రాకూడదని కోరుకొంటున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఈ ఏడాదిలో అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలతో పాటు టీడీపీ బూత్ కమిటీ ,గ్రామ కమిటీ,సాధికారిక కమిటీ సభ్యులపై ఎంతో ఉందన్నారు. ప్రజలకు ఈ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి చేసిన పనులను వివరిద్దామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడించారు. నియోజకవర్గంలో సుమారు 18 కోట్లతో గుంతలు లేని రోడ్లను చేపట్టామని తెలిపారు. ఇంకా అనేక కార్యక్రమాలు చేపట్టామని చేసిన అభివృద్ధి పనులను కార్యకర్తలకు వెల్లడించారు. అయితే అందరం కలిసికట్టుగా ఐక్యమత్యంతో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని పిలుపునిచ్చారు. ఎలాంటి వర్గ విభేదాలకు తావులేదన్నారు. ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే కుటుంబ సభ్యుల మాదిరిగా కలిసిమెలిసి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేద్దామని కార్యకర్తలకు సూచించారు. భవిష్యత్తులో జరిగే అభివృద్ధి పనులను ఆయా గ్రామాల్లో కార్యకర్తలతో చర్చించి వారికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి కార్యకర్తలను ఆదుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈరోజు నుంచి ఆగస్టు రెండు వరకు వారి గ్రామాల్లో ప్రభుత్వం చేసిన సుపరిపాలన లో తొలి అడుగు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధిని ఇంటింటికి తీసుకెళదామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ఏపీ అభివృద్ధికి గొప్ప విజన్ కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబే

- పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి
- వైసిపి ప్రభుత్వ హయంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు





**అనంతపురం జూలై 01 నవభూమి** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి విజన్ కలిగిన నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మాజీ మంత్రి డాక్టర్ రఘునాథ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు మండలం కొడవ గాని పల్లి, మైలేపల్లి , కొత్తచెరువు ,బుక్కపట్నం , పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి బడే నాయక్ తండ తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రి పర్యటించి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ మంత్రికి కూటమి పార్టీల పార్టీ నాయకులు కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి ఒక విజన్ కలిగిన నేత ముఖ్యమంత్రి కావడం వల్ల అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి వైపు నడిపిస్తున్నాడని పేర్కొన్నారు. గత 15 ఏళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగిందన్నారు. దీంతో రాష్ట్రం అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మారి అభివృద్ధి పూర్తిగా కుంటుబడిందని అన్నారు .అలాంటి రాష్ట్రాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా జులై రెండు నుంచి ఇంటింటికి కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా చేపడుతుందన్నారు అందులో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గంలో బుధవారం అమడకూరు మండలం కసముద్రం నుంచి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి శ్రీకారం చుడతారని అందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కూటమి పార్టీల నాయకులకు, కార్యకర్తలకు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.

## జులై 2 నుంచి ప్రభుత్వం చేసిన

# మంచిని ప్రజల్లోకి తీసుకుపోదాం

- చంద్రబాబు సూపరి పాలనలో కూటమి ప్రభుత్వం తొలి అడుగు
- అతి త్వరలో అన్నదాత సుఖీభవ ద్వారా రైతు ఖాతాలోకి డబ్బులు
- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె





**అనంతపురం జూలై 01 నవభూమి** కూటమి ప్రభుత్వం లో రాష్ట్రంలో చేసిన మంచినీ ప్రజల్లోకి తీసుకెళ్దామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి టీడీపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు . మండలంలోని ఐటిఐ కలశాలలో మంగళవారం పుట్టపర్తి నియోజవర్గ టీడీపీ కన్వీనర్లు ,క్లస్టర్ ,యూనిట్ ఇన్ ఛార్జ్ లు ,గ్రామ కమిటీ ,బూత్ కమిటీ ,సాధికారత కమిటీ సభ్యులు ,అనుబంధ సంఘాల కమిటీ సభ్యులతో ఏడాదీ పాలనపై కూటమి ప్రభుత్వం జులై 2 నుంచి ఇంటింటికి కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమం పై నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇది మంచి ప్రభుత్వం అని సగౌరవంగా చెప్పుకొనే మంచి రోజులు వచ్చాయని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఆమడగూరు మండలం కసముద్రం నుంచి బుధవారం ఇంటింటికి ప్రభుత్వం అనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం లో ఒక సుపరిపాలనకు తొలి అడుగు అన్నారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మూడు రెట్లు పెంచి ఒకే రోజులో 64 లక్షల కుటుంబాలకు పంపిణీ చేస్తోందని తెలిపారు. అది త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏడాదికి 20000 ఇచ్చే కార్యక్రమంలో భాగంగా తొలి దశలో 7000 రూపాయలు రైతు ఖాతాల్లోకి జమ చేస్తుందని తెలిపారు. దీపం పథకం ద్వారా అర్హత కలిగిన మహిళలు ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తుందన్నారు ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు రూ.5 రూపాయలకే పేదలకు మూడు పూటలా కడుపు నింపేలా నాణ్యమైన భోజనాన్ని అందిస్తోందని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేపడుతోందని తెలిపారు అంతేకాకుండా మరోవైపు రాష్ట్రంలో అమరావతి రాజధాని, పోలవరం తో పాటు అనేక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపడుతోందని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లో 193 చెరువులతోపాటు రెండు రిజర్వాయర్లు నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు ఇవి కాక పుట్టపర్తిలో నూతన స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు అందుకు స్థలం అవసరమని వాటి సేకరణ కోసం అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కానీ ఎమ్మెల్యేగా ఎన్నికైన అనాతికాలంలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వం నుంచి ముఖ్యమైన వాటికి జీవోలు తీసుకొచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలను చేపడుతోందని అందుకు ఉదాహరణగా ఈమధ్య సత్యసాయి బాబా 100వ శతజయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ , ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర్ల ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం సత్వరమే పరిష్కారం చూపుతోందనీ పేర్కొన్నారు. రాష్ట్రంలో పుట్టపర్తి నియోజకవర్గం ఆదర్శంగా నిలుపుతామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అందుకు తగినట్లుగా కార్యకర్తలు పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రజలకు దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జులై 2 నుంచి అమడుగూరు మండలం కసముద్రం నుంచి ఇంటింటికి కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. అంతకుముందు ఒడి చెరువు మండలంలోని కొండక మార్ల పంచాయతీలోని గంగిరెడ్డిపల్లి బీసీ కాలనీలో ఓడి చెరువు ఎస్సీ కాలనీలో గాజుగుంటపల్లి మిట్టపల్లి పంచాయతీల్లో ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేపట్టారు. మల్లాపల్లి లో వాల్మీకి మహర్షి గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఇది ప్రజా ప్రభుత్వం



**అనంతపురం జూలై 01 నవభూమి** ఇది ప్రజా ప్రభుత్వమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.పుట్టపర్తి నియోజకవర్గం లోని నల్లమాడ మండలం వెళ్ళమద్ది పంచాయతీలోని కొత్తపల్లి తండాలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా వృద్ధులు, వితంతు, వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేపట్టారు. నల్లమాడ మండలంలోని కొత్తపల్లి తండా , రెడ్డిపల్లి , కమ్మవారిపల్లి ,నల్లమాడ ,చౌటకుంటపల్లి, ఓడి చెరువు మండలం కొండక మార్ల , ఓడి చెరువు బీసీ కాలనీ , గాజుకుంటపల్లి, మిట్టపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ , ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రజల సంక్షేమం , అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి జవాబుదారీగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏడాదిలోపే సుమారు 80 శాతం హామీలను అమలు చేశామని తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం ఇదేనని సగర్వంగా చెప్పుకొనే స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో అమలు చేసిన సంక్షేమం ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.3వేలు ఉన్న పెన్షన్ ను 4వేలకు పెంచి ఒకేరోజులో 66 లక్షల కుటుంబాలకు 4400 కోట్లు లబ్ధిదారులకు అందజేస్తోందని తెలిపారు. ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా రూ.13వేలు తల్లి ఖాతాలో డబ్బులు అందజేశామన్నారు. అంతేకాక పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాం దుస్తులు , మధ్యాహ్నం భోజనం ద్వారా విద్యార్థులకు సన్న బియ్యం ,నాణ్యమైన ఆహారం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ఏడాదిలో దీపం పథకం ద్వారా మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేసే కార్యక్రమాన్ని కూడా చేపట్టామన్నారు. జగన్ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ని రద్దు చేశామన్నారు. అంతే కాకుండా మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేసే కార్యక్రమాన్ని కూడా చేపట్టామన్నారు. త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా మొదటి దశ కింద రూ.7వేలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఎన్నికలకు ముందు టిడిపి మేనిఫెస్టో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని తెలిపారు.

## కైకరంలో ఘనంగా ప్రారంభమైన వ్యవసాయ పనులు



**దెందులూరు జులై 1 నవభూమి** ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం కైకరం గ్రామంలో వ్యవసాయ పనులను ముమ్మరంగా ప్రారంభించారు.మంగళవారం నాడు ప్రపంచ వ్యవసాయ దినోత్సవ భాగంగా రైతు బూరపు హరికృష్ణ మాట్లాడుతూ వ్యవసాయం అనే పదంలోనే సహాయం ఉందని,అగ్రికల్చర్ అనే పదంలోనే కల్చర్ ఉందని ప్రపంచానికి కల్చర్ని సహాయం చేసే గుణాన్ని నేర్పిన స్ఫూర్తి రైతన్నది నని ఈ సందర్భంలో గుర్తు చేశారు.ఉంగుటూరు శాసనసభ్యులు ఉత్సమట్ల ధర్మరాజు వారి సహకారంతో వ్యవసాయ పనులు సక్రమంగా సజావుగా సాగుతున్నాయని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## జిల్లాలో పలు పథకాల నిధులతో చేపట్టిన నిర్మాణం పనులను

# త్వరతగతిన పూర్తి చేయాలి:కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం జూలై 1: .(నవభూమి ప్రతినిధి)** జిల్లాలో వివిధ పథకాలు కింద కొనసాగుతున్న నిర్మాణ పనులను వేగ వంతం చేసి ఆ యొక్క వసతులను ప్రజలకు అందుబాటు లోకి తేవాలని జిల్లా కలెక్ట ర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత ఇంజనీర్లను కాంట్రాక్టర్లను ఆదేశించారు. . అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని పలు నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత ఇంజనీర్లు కాంట్రాక్టర్లతో . మంగళవారం సమీక్షించి నిర్మాణాలు పూర్తి చేసేందుకై తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జొన్నాడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు టైం లైన్లో ఫ్లైయాస్ తో వంతెన కు అనుబంధంగా అప్రోచ్ రోడ్ల నిర్మాణాన్ని వేగవం తం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ప్రస్తుత వర్షాకా లంలో సర్వీస్ రోడ్లు అ ధ్వాన్నంగా మారాయని, ఈ ప్రాంతంలో ఇసుక స్టాక్ యార్డులు ఉండడం మూలంగా ఇసుక తర లింపుకు ఇబ్బందులు తలెత్తకుండా ఈ సర్వీస్ రోడ్లను వారం రోజుల్లోగా బాగు చేయాలని అప్రోచ్ రోడ్లను నవంబర్ నెలాఖరు నాటి కి పూర్తి చేయాలని 216 జాతీయ రహదారి నిర్మాణ పనుల పై మూడవ పార్టీ తనిఖీ నిర్వహించడం జరుగు తుందన్నారు. పాశర్లపూ డి జంక్షన్ పనులు జాప్యా లకు తావు లేకుండా వేగ వంతం చేయాలని నగరంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని పనులు, గెద్దాడ గ్రామం లో పనులు మొత్తం పనులు సెప్టెంబర్ నెల చివరి నాటికి పూర్తి చే యాలన్నారు. టోల్ ప్లాజా నిర్మాణానికి అడ్డంకులను తొలగించాలని అయినవిల్లి గ్రామంలో నిర్మిస్తున్న నాలుగు వందలు కె.వి విద్యుత్ ఉప కేంద్రానికి కొత్తపేట నుండి నూత నంగా ఒకటి ముప్పది కె.వి టవర్లు అరువది నాలుగు నిర్మించాల్సి ఉండగా ఇప్పటికే భూసేకరణ ప్రక్రియ పూర్తయిందని వీటిలో పది టవర్లకు బేస్మెంట్లు నిర్మాణం కూడా జరిగిందని ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో మిగిలిన టవర్లు ఖరీఫ్ పంట అనంతరం దశల వారీగా పూర్తి చేయాలని . కోటిపల్లి - నరసాపురం రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించి శానపల్లి లంక వద్ద రైతులు భూమి ని ఇవ్వడానికి అంగీకారం తెలిపారని, భూ యజ మాని నుండి అంగీకార పత్రం తీసుకొని ఇస్తామ ని జిల్లా కలెక్టర్ తెలిపారు. నరసాపురం బైపాస్ రోడ్డు కు సంబంధించి 98శాతం భూసేకరణ పూర్తయింద ని 2 శాతం మాత్రమే పెండింగ్ ఉందన్నారు. 2022 లో అవార్డు ఇచ్చి సేకరించిన భూ ములకు సరిహద్దులలో వెంటనే ఫెన్సింగ్ లేదా స్తంభాలు ఏర్పాటు చేయాలని జాతీయ రహదారుల ఇంజనీర్లను ఆదేశించా రు. సేకరించిన 75 ఎకరాల భూములను స్వాధీన పొజిషన్లోనికి సంబం ధిత ప్రాజెక్టుల యాజమాన్యాలు తీసు కోవాలని లేని పక్షం లో సమస్యలు ఉత్పన్న మయ్యే అవకా శాలు ఉంటాయని ఆయ న స్పష్టం చేశారు. కావున త్వరగా టెండర్లు పిలిచి నిర్మాణ పనులు ప్రారం భించాలన్నారు. ఊడి ముడిలంక ,లంక గ్రామాలకు వంతెనను సుమారు రూ.49.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన నిర్మాణ పనుల ను 2026 ఏడాది చివరి నాటికి పూర్తి చేయాల న్నారు. వాడపల్లి గ్రామం వద్ద ముంపు నీరు దిగువ కు సులభతరంగా పారేం దుకు చేపట్టిన సైఫాన్ నిర్మాణ పనులను వేగ వంతం చేయాలని. జిల్లాలో ఏడు నియోజక వర్గాలలో రామచంద్ర పురం నియోజకవర్గ ద్రాక్షారామ గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణానికి సుమారు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో స్థల సేకరణ చేయడం జరి గిందని. మిగిలిన ఆరు నియోజకవర్గాలలో తల సేకరణకు చర్యలు ముమ్మరంగా కొనసాగుతన్నాయని. స్థానిక వర్గానికి సంబంధించి ఉప్పల గుప్తంలో ఆరు ఎకరాలు భూసేకరణకు ప్రతిపాదించామని ఇండస్ట్రియల్ పార్కు అనుబంధంగా అప్రోచ్ రహదారులు విశాలంగా ఉండాలని మౌలిక వసతు ల కల్పన పూర్తిస్థాయిలో చేపట్టాలని సంబంధిత శాఖల ఇంజనీర్లు కాంట్రాక్టర్లను ఆయన ఆదే శించారు. ఈ కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి, ఏపీ ఐసీసీ జోనల్ మేనేజర్ ఏ రమణారెడ్డి, జాతీయ రహదారుల ఏఈలు వెంకటరమణ, శ్రీనివాస్ ట్రాన్స్కో డి ఈ పుల్లయ్య, డ్రైనేజీ డి ఈ నాగార్జున రావు, పంచాయతీరాజ్ ఎస్ ఇ పి రామకృష్ణారెడ్డి, డి ఈ , ఎ రాంబాబు, రైల్వే ఇంజనీర్లు అజయ్ ప్రసాద్ అసోసియేట్ ఇంజనీర్ పి ఎస్ రావు తదితరులు పాల్గొన్నారు.



